www.vishalabharati.com
epaper:vishalabharati.com

శనివారం, హైదరాబాద్
21 అక్టోబర్ 2023

# విశాల భారతి

GREATER HYDERABAD

తెలుగు దినపత్రిక



5

## సుధీర్ రెడ్డినే భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం



## అంజన్న వెంటే మేమంతా

బిఆర్ఎస్ సర్పంచ్ లు, ఎంపీటీసీలు పార్టీ మారుతున్నారంటూ ప్రతిపక్షపార్టీలు తప్పడు ప్రచారాలు చేస్తున్నాయని, తప్పడు ప్రచారాలతో అధికారంలోకి రావాలనుకుంటే ప్రజలు నమ్మరని అంజన్న వెంటే మేమంతా ఉండి ఆయనను గెలిపించుకుంటామని బిఆర్ఎస్ సర్పంచ్, ఎంపీటీసీలు అన్నారు.

3



## ఓట్లు అడగాలని ఎలా వస్తారు: శిల్పా చారి

గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఓట్లు అడగాలని ఎలా వస్తారని, వైయస్సార్ తెలంగాణ పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ కేఎస్. శిల్ప చారి అన్నారు.

4



## కంటోన్మెంట్ లో గుండెగుండెకూ గులాబీ

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందితకు అనూహ్య స్పందన
- లాస్యనందితకే మా ఓటు అంటున్న జనం

4

# బీఆర్ఎస్‌కు బండి రమేష్ గుడ్ బై



## రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**

శేరిలింగంపల్లిలో బీఆర్ఎస్ పార్టీకి మరో గట్టి ఎదురుదెబ్బ తగిలింది.ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ టిక్కెట్ ఆశించి భంగపడ్డ బండి రమేష్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కరీంనగర్ లో కొనసాగుతున్న కాంగ్రేస్ పార్టీ బస్సు యాత్రలో ఆ పార్టీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాహుల్ గాంధీ కాంగ్రెస్ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

**కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బండి రమేష్..?**

కాంగ్రేస్ పార్టీలో శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించాలని బండి రమేష్ ఆశీసుస్తుండగా ఇప్పటికే ఇక్కడ కాంగ్రెస్ పార్టీలో చేరిన మాదాపూర్ కార్పొరేటర్ వి.జగదీశ్వర్ గౌడ్ సీటు ఖరారైన నేపథ్యంలో కూకట్



పల్లి నుండి బరిలో దించేందుకు ఆ పార్టీ అధీష్టానం సిద్ధమైనట్టు సమాచారం.ఏదేమైనా అటు జగదీశ్వర్ గౌడ్ దంపతులు ఇటు బండి రమేష్‌లు పార్టీని వీడటంతో శేరిలింగంపల్లిలో బీఆర్ఎస్ పార్టీకి తీవ్ర నష్టమనే విశ్లేషకులు భావిస్తున్నారు.

## మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు బీ ఫామ్

### వీరతిలకం దిద్ది బీ ఫామ్ అందుకున్న తలసాని

**సికింద్రాబాద్,విశాలభారతి:** బీ ఆర్ ఎస్ లో బీ ఫామ్ ల పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది ఒక్కో రోజు ఒక్కో నేత కు బీ ఫామ్ అందిస్తున్నారు. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కు సీఎం కెసిఆర్ స్వయంగా బీ ఫామ్ అడందించారు. ముహూర్తం,తిది, సమయం చూసి ఆయా నేతలకు ఫామ్ అందిస్తున్నట్లు పార్టీ నేతల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. మొదటి సారి 50మందికి ఆ తర్వాత మరికొందరికి బీ ఫామ్ ఇచ్చిన విషయం తెలిసిందే కాగా నిన్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ మంత్రి కడియం శ్రీహరి కి అందజేశారు. తాజాగా ghmc పరిధిలో తలసాని కి బీ ఫామ్ అందించారు. దీనితో తలసాని కుటుంబం లో ఆయన అభిమానుల్లో ఆనందం నెలకొన్నది. బీ ఫామ్ తీసుకునేందుకు మంత్రి వీర తిలకం దిద్ది సీఎం కెసిఆర్ నుంచి అందుకోవడం అందరిని ఆకట్టుకుంది. బి ఫామ్ ను అందుకున్న ఆయన సనత్ నగర్ నియోజకవర్గ MLA అభ్యర్థిగా భరి లో ఉన్నారు. ముచ్చటగా మూడో సారి గెలిచి నిలుస్తాని ఆశాభావం వ్యక్తం చేశారు.





## ఎన్నికల విధులపై పరిపూర్ణమైన అవగాహన ఉండాలి

- నామినేషన్లు వేసే సమయంలో ఎన్నికల నిబంధనలు పాటించేలా చూడాలి.
- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్,విశాలభారతి:** వ్యాప్తంగా శాసనసభ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల నిబంధనలు ఖచ్చితంగా అమలయ్యేలా సంబంధిత శాఖల అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని అప్పుడే ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుగుతాయని ఈ విషయంలో నిర్లక్ష్యం చేయరాదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్

..మిగతా |2| లో



2

## కాంగ్రెస్ పార్టీకి రానున్న ఎన్నికల్లో పట్టంకట్టడం ఖాయం

### మేడ్చల్ నియోజకవర్గం అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్





# ఎన్నికల విధులపై పరిపూర్ణమైన అవగాహన ఉండాలి

- **నామినేషన్లు వేసే సమయంలో ఎన్నికల నిబంధనలు పాటించేలా చూడాలి.**
- **జిల్లాలోని ఎన్నికల కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అన్ని వసతులు కల్పించాలి.**
- **మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్**

**మేడ్చల్,విశాలభారతి:** వ్యాప్తంగా శాసనసభ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల నిబంధనలు ఖచ్చితంగా అమలయ్యేలా సంబంధిత శాఖల అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని అప్పుడే ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుగుతాయని ఈ విషయంలో నిర్లక్ష్యం చేయరాదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, ఎన్నికల సిబ్బందితో , క్రిటికల్ పోలింగ్ స్టేషన్ల ఖరారు,. నామినేషన్ల తయారీ ENCORE సాఫ్ట్ వేర్ అవగాహన, పోస్టల్ బ్యాలెట్ కేటాయింపు సంసిద్ధత, EVM స్ట్రాంగ్ రూమ్, సువిధ పోర్టల్ ,ర్యాండమైజేషన్ తర్వాత పీఓలు/ఏపీఓలకు శిక్షణ కోసం వేదికల గుర్తింపు,. పోలింగ్ స్టేషన్ల సందర్శన మరియు , పోలింగ్ స్టేషన్లలో ఏవైనా మార్పులు , ఎన్నికల వ్యయ బృందాలు తీసుకోవాలిసిన చర్యలు ,పలు అంశాలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలకు సంబంధించి పూర్తి వివరాలను త్వరగా సమర్పించాలని సూచించారు. దీంతో పాటు నామినేషన్ల తయారీకి సంబంధించి ఎన్కోర్ సాఫ్ట్వేర్పై పూర్తి అవగాహన కలిగి ఉండాలనిన్నారు. జిల్లాలోని ఐదు శాసనసభ నియోజకవర్గాలకు సంబంధించి ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎమ్) స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, కౌంటింగ్ పాయింట్లకు సంబంధించి అన్ని రకాల వివరాలను పూర్తి స్థాయిలో అందచేయాల్సిందిగా సమావేశంలో గౌతమ్ అధికారులకు ఆదేశించారు. జిల్లాలోని ఆయా శాసనసభ నియోజకవర్గాల్లో నామినేషన్లు వేసే సమయంలో ఎన్నికల కమిషన్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాల్సిందిగా నామినేషన్లు వేసే సమయంలో తీసుకోవాల్సిన చర్యలు గురించి తెలిపినారు , ఎన్నికల కమిషన్ రూపొందించిన సువిధ యాప్ ద్వారా ఆయా రాజకీయ పార్టీలు వారు నామినేషన్ వేసేందుకు 48 గంటల ముందు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని ఈ విషయంలో ఆన్లైన్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే నేరుగా సంబంధిత రిటర్నింగ్ అధికారి ద్వారా అనుమతి ఇవ్వాల్సిందిగా కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 12,500 పోలింగ్ సిబ్బందికి శిక్షణ అవసరమని అందులో ఒక్కో నియోజకవర్గానికి 2,500 మందికి శిక్షణకు ప్రణాళికలు రూపొందించాల్సిందిగా అధికారులకు సూచించారు. జిల్లాలోని పోలింగ్ కేంద్రాలను రిటర్నింగ్ అధికారులు అందరూ తప్పకుండా క్షేత్రస్థాయిలో పర్యటించాలని అక్కడ అన్ని రకాల మౌలిక వసతులు ఉన్నది ? లేనిది చూసి ఏమైనా వసతులు లేనట్లయితే వెంటనే సమకూర్చాల్సిందిగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అధికారులకు వివరించారు. ఎన్నికల ఖర్చుల బృందం తప్పనిసరిగా ప్రతి రి టర్నింగ్ ఆఫీసును పరిశీలించాలని అక్కడ రిజిష్ట్రర్లను తప్పకుండా మెయింటెన్ చేయాల్సిందిగా తెలిపారు. పోలింగ్ స్టేషన్లలో ఏమైనా మార్పులు, చేర్పులు ఉంటే తన దృష్టికి తీసుకొచ్చి తనకు నివేదిక సమర్పించాల్సిందిగా అధికారులకు సూచించారు. పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకొనే వారికి అవసరమైన ఏర్పాట్లు చేయాల్సిందిగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్, అభిషేక్ అగస్త్య, రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, జిల్లాలోని ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ పార్టీకి రానున్న ఎన్నికల్లో పట్టంకట్టడం ఖాయం

**మేడ్చల్ నియోజకవర్గం అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్.**

**మేడిపల్లి,విశాలభారతి:** అవినీతి టిఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సంక్షేమాన్ని అందించేందుకై కాంగ్రెస్ పార్టీ రూపొందించిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రభుత్వ ఏర్పడిన మొదటి రోజే తొలి సంతకంతో అమలు పరుస్తామని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రూపొందించిన ఆరు గ్యారెంటీల పథకాలను ప్రజలకు వివరించేందుకు కాంగ్రెస్ పార్టీ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన గడపగడపకు కాంగ్రెస్ పాదయాత్ర శుక్రవారం బోడుప్పల్ లోని 17వ డివిజన్, 4వ డివిజన్ లలో కొనసాగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి రానున్న ఎన్నికల్లో ప్రజలు పట్టం కట్టిపెట్టడం ఖాయమని అందుకు నాయకులు, కార్యకర్తలు అవిశ్రాంతంగా పోరాడుతూ అవినీతి టిఆర్ఎస్ పాలనను ప్రజలకు వివరించాలన్నారు.టిఆర్ఎస్ పాలనను అంతమొందించినప్పుడే ప్రజా సంక్షేమం తిరిగి ప్రారంభమవుతుందన్నారు,ఈ కార్యక్రమంలో తెలంగాణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కరదర్శి పొన్నం తరుణ్ గౌడ్,మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, కార్పొరేటర్లు కొత్త స్రవంతి కిషోర్ గౌడ్,బొమ్మకు కళ్యాణ్,తోటకూర అజయ్ యాదవ్,ప్రధాన కార్యదర్శిలు కొత్త ప్రభాకర్ గౌడ్,విశ్వం గుప్త,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ నాయకులు,కంటెస్టెంట్ కార్పొరేటర్లు,యూత్ కాంగ్రెస్, s.c సెల్ బీసీ సెల్, మహిళా, మైనారిటీ సెల్,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# గుంటూరు శేషేంద్ర శర్మ జాతీయ సదస్సు

**తెలుగు జాతి గర్వించదగిన కవి గుంటూరు శేషేంద్ర శర్మ**

**శేరిలింగంపల్లి,విశాలభారతి :**
తెలుగుజాతి గర్వించదగిన కవి గుంటూరు శేషేంద్ర శర్మ బహుముఖ ప్రజ్ఞాశాలి అనీ , భారత,రామాయణాలతో పాటు ప్రపంచ సాహిత్యంతో లోతైన అవగాహన ఉన్న కవి అని తెలుగు అకాడమీ పూర్వ సంచాలకులు ఆచార్య కె.యాదగిరి పేర్కొన్నారు. గుంటూరు శేషేంద్రశర్మ జయంతి సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 'గుంటూరు శేషేంద్ర శర్మ రచనలు సమాలోచన' పేరుతో మానవీయ శాస్త్రాల విభాగం ఆధ్వర్యంలో
స్కూల్ ఆఫ్ హ్యూమానిటిస్ డీన్ ఆచార్య వి కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సులో ప్రధాన వక్తగా పాల్గొన్న ఆచార్య కే యాదగిరి మాట్లాడుతూ భావం, అభ్యుదయ కవిత్వాల అపూర్వ సమ్మేళనం గుంటూరు శేషేంద్రశర్మ రచనల్లో కనిపిస్తుందని అన్నారు. సాహిత్యం ద్వారానే సమాజాన్ని మార్చవచ్చునని నమ్మిన సాహితీవేత్తగా ఆయనను అభివర్ణించారు. గుంటూరు శేషేంద్రశర్మ ఎంత సనాతనుడో అంత ఆధునికుడిగా కనిపిస్తాడని ఆచార్య యాదగిరి వివరించారు. తన పాటల ద్వారా తెలంగాణ సాయుధ పోరాటాన్ని కూడా శేషేంద్రశర్మ ప్రతిఫలింపజేశారని అన్నారు.
సభాధ్యక్షత వహించిన ఆచార్య వి. కృష్ణ తన అధ్యక్షోపన్యాసంలో సాహిత్యం ప్రజల కోసం అని నమ్మిన అతి కొద్దిమంది సాహితీవేత్తలలో గుంటూరు శేషేంద్రశర్మ ఒకరని సామ్రాజ్యవాద వ్యతిరేక సాహిత్యాన్ని జనవాణి పత్రికలో రాసి వారిని ఆ విధంగా రష్యా సంక్షోభాన్ని అక్షరీకరించిన గొప్ప సాహితీవేత్త అని వ్యాఖ్యానించారు. సదస్సు లక్ష్యాలను సదస్సు సమన్వయకర్త ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు వివరిస్తూ
ప్రతి యేడాదీ హెచ్ సియులో వివిధ శాఖల వారు గుంటూరు శేషేంద్ర శర్మ ధర్మనిధి స్మారక ఉపన్యాసాలు నిర్వహిస్తారని, అయితే, కొన్ని అనివార్య కారణాల వలన గత ఏడాది నిర్వహించలేదని, ఆ రెండింటినీ కలిపి ఈ ఏడాది ఒక రోజు సదస్సుగా జాతీయ సదస్సుగా నిర్వహిస్తున్నామని వెల్లడించారు. తెలుగులో నోబెల్ బహుమతికి నామినేట్ అయిన కవి గుంటూరు శేషేంద్ర శర్మ అనీ, ఆయన సంస్కృత, ఆంధ్ర, ఆంగ్ల భాషలలో విశేషమైన పాండిత్యం కలిగిన వ్యక్తి అనీ ఆయన తెలుగు సాహిత్యాన్ని విశేషంగా ప్రభావితం చేశారని, ఆ ప్రభావాన్ని సమకాలీన సమాజంతో పాటు భవిష్యత్తుకు బాటలు వేసే విద్యార్థిని విద్యార్థులు తెలుసుకోవడానికి ఈ సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆచార్య దార్ల సదస్సు లక్ష్యాలలో వివరించారు. మానవీయ శాస్త్రాల విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని తెలుగుశాఖ, అంతరిస్తున్న భాషలు మాతృభాష అధ్యయన కేంద్రం, ప్రాచీన విశిష్ట తెలుగు అధ్యయన కేంద్రం సంయుక్తంగా ఈ సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆచార్య దార్ల వివరించారు. 2027 వ సంవత్సరం నుండి గుంటూరు శేషేంద్ర శర్మ శతజయంతి ఉత్సవాలు ప్రారంభమవుతాయని, బహుశా ఉభయ రాష్ట్రాలలో పెద్ద ఎత్తున సాహిత్య కార్యక్రమాలు కూడా నిర్వహిస్తాయని తన ఆకాంక్షను వ్యక్తం చేశారు. సదస్సులో సమర్పించిన పత్రాలతో పాటు మరికొన్ని పత్రాలను కలిపి పుస్తక రూపంలో కూడా తీసుకొస్తున్నట్లు ఆయన వెల్లడించారు.
గుంటూరు శేషేంద్ర శర్మ సతీమణి, ధర్మనిధి ఉపన్యాసాలను ఏర్పాటు చేసిన ప్రముఖ రచయిత్రి రాజకుమారి ఇందిరాదేవి ధనరాజ్ గిరి గౌరవ అతిథిగా పాల్గొనవలసిఉండగా, ఒక అత్యవసర పరిస్థితుల్లో తాను రాలేకపోతున్నానని, సదస్సు విజయవంతం కావాలని సందేశాన్ని పంపించారు.ఈ సదస్సులో శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఓరియంటల్ రీసెర్చ్ ఇనిస్ట్యూట్ డైరెక్టర్ ఆచార్య పి.సి.వెంకటేశ్వర్లు, యోగివేమన విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎన్ ఈశ్వర్ రెడ్డి, సదాశివపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య తాడేపల్లి పతంజలి, ఎస్వీ డిగ్రీ ప్రభుత్వ కళాశాల తెలుగు అధ్యాపకులు డాక్టర్ భారతి, ఆచార్య పిల్లమర్రి రాములు, ఆచార్య గోనా నాయక్, డాభూక్యతిరుపతి తదితరులు గుంటూరు శేషేంద్ర శర్మ సాహిత్యం పై వివిధ అంశాలపై తమ పరిశోధన పత్రాలను సమర్పించారు .
సదస్సు మరొక సమన్వయకర్త, అంతరిస్తున్న భాషలు, మాతృభాషల అధ్యయన కేంద్రం అధ్యక్షులు ఆచార్య పమ్మి పవన్ కుమార్ వందన సమర్పణ చేశారు. ఈ సదస్సులో పరిశోధక విద్యార్థులు,ఎం.ఏ. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## టీఎన్జీవో గృహకల్ప ఆఫీస్ఆవరణలో బతుకమ్మ వేడుకలు

**ముజీబ్ఆధ్వర్యంలో ఆడి పాడిన ఎంప్లాయీస్**

**విశాల భారతి, సిటీ బ్యూరో:** హైదరాబాద్ జిల్లా టీఎన్జీవో యూనియన్ ప్రెసిడెంట్ డా. ఎస్ఎం హుస్సేనీ( ముజీబ్) ఆధ్వర్యంలో అన్ని యూనిట్ల మహిళా సభ్యులతో కలిసి గృహకల్ప కార్యాలయ ఆవరణలో బతుకమ్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. సెంట్రల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్.విక్రమ్ కుమార్, అసోసియేట్ అధ్యక్షుడు కేఆర్రాజ్ కుమార్, ట్రెజరర్ జె.బాలరాజ్, వైస్ప్రెసిడెంట్ కుర్రాడి శ్రీనివాస్, సుజాత, గీతా సింగ్, ఖలీద్ అహ్మద్, వైదిక్ శాస్త్రి, శ్రీధర్ నాయుడు, మహమ్మద్ వహీద్, ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి, నాయకులు జి. ప్రభాకర్, కె.దేవేందర్, జిల్లా ఏపీఆర్వో మహమ్మద్ వహీద్,పాల్గొన్నారు. ఈ సంతోషకరమైన సందర్భంలో డాక్టర్ ముజీబ్ ప్రత్యేకంగా పాల్గొని గ్రాండ్ సక్సెస్ చేసిన మహిళా ఉద్యోగులందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.





## కామర్స్ కళాశాలా లో బతుకమ్మ సంబరాలు

**సికింద్రాబాద్, విశాలభారతి:** ఉస్మానియా విశ్వవిద్యాలయం కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రో.డి.శ్రీరాములు ఆధ్వర్యంలో శుక్రవారం కళాశాల ఆవరణలో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన WE హబ్ సిఈఓ రావుల దీప్తి, ఓయూ ఎస్ బి ఐ చీఫ్ మేనేజర్ శివాంగి కుమార్ మాట్లాడుతూ.

విద్యార్థులు విద్యా తో పాటుగా సాంస్కృతిక సంప్రదాయలను పాటించాలని సూచించారు. తెలంగాణ మహిళలు ఎంతో ఘనంగా జరుపుకునే పండుగ బతుకమ్మ సంబరాలు అన్నారు. కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళశాల ఉపాధి కల్పన కు,ఉన్నత విద్యకు పెటింది పెరు అని,విద్యార్థులు ఎక్కడ ఉన్నా మూలాలు మార్చి పొరదన్నారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రో.డి.శ్రీరాములు, వైస్ ప్రిన్సిపాల్ ప్రో.నరేష్ రెడ్డి, డీన్ ప్రో.వెంకటయ్య, డా.విద్యా సాగర్,అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## శరన్నవరాత్రుల్లో ఎమ్మెల్యే గాంధీ

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** మియాపూర్ డివిజన్ పరిధిలోని జెపి నగర్ లో జరిగిన దసరా పర్వదినం సందర్భంగా శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జరిగిన పూజ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకొని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మర్రపూ గంగాధర్ రావు,శివ,నరేష్,నరేంద్ర, అవినాష్, జితేంద్ర,బాన్న, సాయి,హరీష్, రాకేష్, నరేందర్ ముదిరాజ్,శ్రీధర్,చిరు, అవినాష్పాల్గొన్నారు.









## తెలంగాణ ఐటీ మహిళా విభాగం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

- **బాబు గారిని దీవించమ్మ బతుకమ్మ అంటు ఆటాపాట**
- **ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ తాటికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి**

**విశాలభారతి,హైదరాబాద్:** తెలంగాణ ప్రజల పండగ బతుకమ్మ వేడుకలను తెలుగుదేశం పార్టీ మహిళా ఐటీ విభాగం ఘనంగా నిర్వహించారు. " చంద్రబాబు నాయుడు ని దీవించమ్మ బతుకమ్మ " అని హైదరాబాద్ లో టాంక్ బండ్ వద్ద బతుకమ్మ ను ఏర్పాటు చేసి, ఆడి పాడారు. ప్రత్యేక పూజలు చేసిన అనంతరం బతుకమ్మను హుస్సేన్ సాగర్ లో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ తాటికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి గారు, టిటిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, ఎక్స్ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన గారు, జాతీయ అధికార ప్రతినిధి తిరునగరి జ్యోత్స్న గారు, రాష్ట్ర తెలుగుమహిళా అధ్యక్షురాలు భవనం షకీలా రెడ్డి గారు, మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు ప్రమీల, కృష్ణవేణి రెడ్డి, ప్రధాన కార్యదర్శులు దాసరి మాల్యావతి, నిర్మలా గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.





## ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు

**తుపాకుల మల్లికార్జున్**



**మేడ్చల్, విశాలభారతి:** మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామంలో శ్రీ శివ్వంపేట పోచమ్మమైసమ్మ దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గామాత వద్ద దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన మహిళలు నాగరాణి ప్రథమ, ద్వితీయ పూజిత, తృతీయ శివానీలకు బహుమతులు నిర్వాహకుడు (టిఎస్ఎన్ఎమ్) వ్యవస్థాపక అధ్యక్షుడు తుపాకుల మల్లికార్జున్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్క మహిళకు బహుమతిని అందజేయడం జరిగిందని తెలిపారు. యువతులు, మహిళలలో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి ఇలాంటి పోటీలు దోహదం చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పురోహితుడు వెంకట్ శర్మ, ఉత్సవ కమిటీ సభ్యులు కంభం సుమన్, శ్రీధర్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంజన్న వెంటే మేమంతా

- **బిఆర్ఎస్ సర్పంచ్, ఎంపీటీసీలు**
- **తప్పడు ప్రచారాలతో అధికారంలోకి రావాలనుకుంటే ప్రజలు నమ్మరు**



**షాద్ నగర్,విశాలభారతి:** బిఆర్ఎస్ సర్పంచ్ లు, ఎంపీటీసీలు పార్టీ మారుతున్నారంటూ ప్రతిపక్ష పార్టీలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని,తప్పుడు ప్రచారాలతో అధికారంలోకి రావాలనుకుంటే ప్రజలు నమ్మరని అంజన్న వెంటే మేమంతా ఉండి ఆయనను గెలిపించుకుంటామని బిఆర్ఎస్ సర్పంచ్, ఎంపీటీసీలు అన్నారు.శుక్రవారం షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. దేశంలో ఎక్కడ లేని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత కేసీఆర్ దని, ముఖ్యమంత్రి సహకారంతో నియోజకవర్గంను అంజన్న ఎంతో అభివృద్ధి చేసాడని మరోసారి అంజన్నను ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామన్నారు.ప్రభుత్వ పథకాలు నచ్చి అంజన్నకు మద్దతుగా నిలిచామని, ప్రతి నిమిషం ప్రజాసంక్షేమం కోసం పరితపించే అంజన్న ఎమ్మెల్యేగా ఉండటం మనకు అవసరం అన్నారు. సర్పంచ్ లు వెంకటే రెడ్డి, నవీన్ కుమార్, శ్రీశైలం గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, కృష్ణయ్య,జగన్ నాయక్, రాములు నాయక్, శంకర్ నాయక్, నిధురం కృష్ణయ్య, తోట ఆంజనేయులు, ఎంపీటీసీ లు మల్లేష్ యాదవ్, నాగిళ్ళ యాదయ్య, రాజు, యాదయ్య చారి, నాయకులు మురళీధర్ రెడ్డి, జగదీశ్వర్ గౌడ్, నారాయణ రెడ్డి, లక్ష్మినారాయణ గౌడ్, విశ్వనాథం, పల్లె నర్సింగ్ రావ్, అంజిరెడ్డి, జమాల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.


# ఓట్లు అడగాలని ఎలా వస్తారు: శిల్పా చారి



**సికింద్రాబాద్, విశాలభారతి:** గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఓట్లు అడగాలని ఎలా వస్తారని, వైయస్సార్ తెలంగాణ పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గ కో ఆర్డినెటర్ కేఎస్. శిల్ప చారి అన్నారు. శుక్రవారం సీతాఫల్మండిలోని ఎన్ పి ఆర్ కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. 2014 మరియు 2018 ఎన్నికల్లో సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలో నిరుపేదలకు 10 వేల డబల్ బెడ్ రూమ్స్ కట్టిస్తాను అని వాగ్ధానం చేసాడు, కానీ ఇప్పిటి వరకు 500 కూడా నిర్మాణం జరగలేదని, ఇప్పుడు ఏ మొఖం పెట్టుకొని ఓట్లు అడగడానికి వచ్చాడు అన్నారు. మెట్టుగూడా డివిజన్ లో స్మశానవాటిక కబ్జా గురవుతున్న ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదు ఎందుకంటే తన పార్టీ వారు కబ్జా చేస్తున్నారని, అడ్డగుట్ట ఏర్పడి 40 ఏళ్ళు అవుతున్న ఇప్పటికి డ్రైనేజి వ్యవస్థలో ఆధునీకరణ జరగలేదు, ఇప్పటికి డ్రైనేజ్ లు పొంగిపొర్లుతున్నాయి ఆవేదన వ్యక్తం చేశారు.చిలకలగూడ, సీతాఫలమండి, వారాసిగూడా ప్రధాన నాల కబ్జాకు గురిఅవుతున్న పట్టింపు లేదు, తూతుమంత్రంగా పూడికతీత పనులు చేశారు అని,పేరుకు మాత్రమే 5 డివిజన్లలో ప్రజలు ఎన్నుకున్న కార్పొరేటర్లు కానీ పెత్తనం మొత్తం తన 5 మంది కొడుకులు పెత్తనం అన్నారు. ప్రధాన రహదారుల రోడ్ల విత్తరణ జరగలేదని,సీతాఫలమండి రైతు బజార్ అన్నాడు ఇప్పటి వరకు ఏర్పాటు జరగలేదని, సీతాఫలమండిలో ప్రభుత్వ ఇంటర్ డిగ్రీ కాలేజిలు ఏర్పాటు అయిన కనీస వసతులు లేక విద్యార్థులు చదువుకోడానికి ఆసక్తి చూపించడం లేదన్నారు. దళిత బంధు లో అవినీతి తన కార్యకర్తలకు మాత్రమే ఇచ్చి అర్హులైన వారికి మెండి చేయి చూపిన ఘనత పద్మారావుదే అన్నారు.అడ్డగుట్టలో 40 పడకల ఆసుపత్రి అన్నారూ, ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో హంగామా ఆర్భాటం ఎమ్మెల్యే మళ్ళీ తప్పుడు వాగ్దానాలు తెరలేపారు, పాదయాత్ర మొదటిరోజే అడ్డంకులు, ప్రజల నుండి నిరసన ఇదే ఉదాహరణ అన్నారు. ఈ ప్రభుత్వలో పేపర్ లీకేజిలు విద్యార్థి జీవితాలతో ఆడుకుంటున్నాడు. ముఖ్యమంత్రి బౌద్ధ నగర్ డివిజన్ దత్తత అన్నాడు అభివృద్ధి లేదన్నారు. లిక్కర్ స్కాముతో రాష్ట్రం పరువు పోయిందన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు గీత నాయుడు,జై కుమార్,విజయ్, శ్రీనాథ,నాగరాజు,సైదులు, మదవి,పద్మజ,సైదులు,పాల్గొన్నారు.

# 'పట్నం టికెట్ రంగారెడ్డికి లాంఛనమే!'

## 'మల్‌రెడ్డికి కాంగ్రెస్ అధిష్ఠానం గ్రీన్‌సిగ్నల్'



**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని ఆ పార్టీ అధిష్ఠానం ఖరారు చేసింది. కాంగ్రెస్ తొలి విడత జాబితాలో రంగారెడ్డి పేరు లేకపోవడంతో నాయకులతో పాటు కాంగ్రెస్ శ్రేణులు తీవ్ర నిరుత్సాహానికి గురయ్యారు. రంగారెడ్డి కూడా నారాజై శేరిగూడలో ప్రచారం నిర్వహిస్తూ మధ్యలోనే వెళ్లిపోయారు. దీంతో కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు ఒకింత విస్మయానికి గురయ్యారు. ఎన్నో తర్జనభర్జనలు, సమీకరణల మధ్య రంగారెడ్డికే కాంగ్రెస్ అధినాయకత్వం టికెట్ కన్ఫమ్ చేసినట్టు అత్యంత విశ్వసనీయ సమాచారం. అయితే... ఇబ్రహీంపట్నం నియోజకవర్గ టికెట్ కోసం కాంగ్రెస్‌లోని మరో ఇద్దరు నేతలు తీవ్రంగా పోటీ పడ్డారు. ముఖ్యంగా రంగారెడ్డికి మల్రి నిరంజన్‌రెడ్డి నుంచి గట్టి పోటీ ఎదురైంది. ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డికి నిరంజన్‌రెడ్డికే టికెట్ ఇవ్వాలని పట్టుబట్టడంతో ఈ వ్యవహారం మరింత కఠినంగా మారింది. మరోవైపు కాంగ్రెస్‌సీపీఎం పొత్తు పొడిస్తే... లెఫ్ట్ పార్టీకే టికెట్ దక్కుతుందన్న ఊహాగానాలు వెలువడ్డాయి. ఓ వైపు కోమటిరెడ్డిని, మరోవైపు లెఫ్ట్ పార్టీలను బుజ్జగించేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం టైమ్ తీసుకుందని చెబుతున్నారు. ఈ తరుణంలో ఇబ్రహీంపట్నంలో ఇన్నాళ్లు కాంగ్రెస్‌కు వెన్నెముకగా ఉండి, క్యాడర్ చెక్కు చెదరకుండా అండగా ఉన్న మల్‌రెడ్డి రంగారెడ్డి వైపే అధిష్ఠానం మొగ్గు చూపినట్టు తెలుస్తోంది. ఇవాళో, రేపో కాంగ్రెస్ తమ రెండో విడత జాబితా ప్రకటించబోతోంది.

# కంటోన్మెంట్ లో గుండెగుండెకూ గులాబీ







- **బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందితకు అనూహ్య స్పందన**
- **లాస్యనందితకే మా ఓటు అంటున్న జనం**
- **సంక్షేమ సర్కారుకే ఓటేస్తామని ప్రతిజ్ఞ**

**సికింద్రాబాద్,విశాలభారతి:** అదే జోరు.. అదే హోరు అంటూ సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత ప్రచారంలో దూసుకుపోతోంది. స్థానిక ప్రజలపై నాన్న సాయన్న చూపిన ప్రేమ లాస్యనందితకు కలిసి వచ్చింది. ఆమెకు జనం నుంచి అపూర్వమైన స్పందన రావడం తో రెట్టింపు ఉత్సహంతో మూడోరోజు ప్రచారం హోరుగా సాగింది. మాజీ బోర్డు సభ్యులు నళిని కిరణ్ తో కలిసి 4వ వార్డులో ఆమె పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా లాస్యనందితకు ఘనస్వాగతం లభించింది. డప్పు దరువులు, గులాబీ జెండాల రెపరెపలతో హోరెత్తింది. కార్యకర్తల జయజయధ్వానాలతో 4వ వార్డు హోరెత్తింది.

4వ వార్డు పరిధిలోని హరిజన బస్తీ, మాల బస్తీ, పెద్ద బస్తీ, సుబ్బారావు కాలనీ, విజయ నగర్ కాలనీల్లో లాస్యనందిత పాదయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా లాస్యనందితపై పూల వర్షం కురిపించి స్థానికులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రచారంలో ఎక్కడ పెద్దవాళ్లు కనిపించినా లాస్యనందిత వారి ఆశీర్వాదం తీసుకున్నారు. చిన్నారులను ఆనందంగా పలకరిస్తూ ముందుకు సాగారు. ప్రజా సమస్యల గురించి తెలుసుకుంటూ గులాబీ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. దీంతో మహిళలంతా సాయన్న కుమార్తెకు అండగా ఉంటామని స్పష్టం చేశారు. సంక్షేమ సర్కారును మరోసారి గెలిపించుకుంటామన్నారు. ఈ సందర్భంగా లాస్యనందిత మాట్లాడుతూ... ఎన్నికల ప్రచారంలో జనం నుంచి వస్తున్న స్పందన అద్వితీయంగా ఉందన్నారు. దివంగత ఎమ్మెల్యే సాయన్న, దివంగత నేత వెంకట్రావు చొరవతో 4వార్డులో అనేక అభివృద్ధి పనులు జరిగాయని గుర్తుచేశారు. సంక్షేమ పథకాల బీఆర్ఎస్ కు జనంలో మంచి ఆదరణ ఉందన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని జనమంతా కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. అన్నివర్గాల ప్రజలు స్వచ్ఛందంగా గులాబీపార్టీకి సంపూర్ణ మద్దతు పలకడం హర్షణీయమన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం లాంఛనమే అయినప్పటికీ.. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరిస్తామన్నారు. అభివృద్ధే తమ ఎజెండా అని, ప్రజాసేవే బీఆర్ఎస్ పార్టీ లక్ష్యమన్నారు. కాబట్టి జనమంతా తనను భారీ మెజార్టీతో గెలిపించి, ఆశీర్వదించాలని కోరారు. దివంగత ఎమ్మెల్యే సాయన్నలాగే తాను కూడా ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని లాస్యనందిత స్పష్టం చేశారు. ఈ పాదయాత్రలో బీఆర్ఎస్ నాయకురాలు నివేదిత, సీనియర్ నాయకులు పనస శ్రీకాంత్, వినోద్, రామ్మోహన్, కిరణ్, బాల, గంగారామ్, లడ్డూ, పరిమళ్, నరేశ్, మహేశ్, పనస సంతోష్, హ్యాపీ టీమ్, సదానంద్ గౌడ్, చిన్న, సురేఖ, అశోక్, మురళి యాదవ్, శత్రుఘ్న మధు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# బ్యాక్ లాగ్ ఎగ్జామ్ లను మరొకసారి నిర్వహించాలి

## ఓయూ ఏఐఎస్ఎఫ్

**సికింద్రాబాద్, విశాలభారతి:** అధికంగా ఉన్న ఫీజులను తగ్గించి వన్ టైమ్ ఛాన్స్ బ్యాక్లాగ్ పరీక్షలను మరొకసారి నిర్వహించాలని ఓయూ కౌన్సిల్ ఆధ్వర్యంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొ. లక్ష్మీనారాయణ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా AISF నాయకులు మాట్లాడుతూ .గత సంవత్సరం ఓయూ పరిధిలోని బ్యాక్లాగ్ పరీక్షలకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది కానీ ఇచ్చిన నోటిఫికేషన్ లో ఫీజులు అధికంగా 2010 2014 బ్యాచ్ లకు ఒక సబ్జెక్టుకు పదివేలు,201516 బ్యాచ్ లకు ఒక సబ్జెక్టుకి 1000 రూపాయలు ఉండడం మూలంగా చాలామంది పేద విద్యార్థులు ఫీజులు కట్టే స్తోమత లేక పరీక్షలు రాయలేకపోయారు. కాబట్టి అధికంగా ఉన్న ఫీజులను తగ్గించి మరొకసారి వన్ టైమ్ ఛాన్స్ బ్యాక్లాగ్ పరీక్షలను నిర్వహించి పేద విద్యార్థులకు అవకాశం కల్పించాలని అన్నారు.సానుకూలంగా స్పందించిన రిజిస్ట్రార్ స్టాండింగ్ కమిటీలో చర్చించి నిర్ణయం తీసుకొని విద్యార్థులకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.కార్యక్రమంలో AISF యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు లెనిన్,నెల్లి సత్య, సహాయ కార్యదర్శులు ఆరెకంటి భగత్, గంటి రాజు, శ్రావణ్ లు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు కొత్త బట్టలు..

## 'ఇడెం స్వరూప స్మారక సేవా సంస్థ' ఆధ్వర్యంలో పంపిణీ




**రామన్నపేట, విశాల భారతి:** రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలోని గ్రామపంచాయతీ శానిటేషన్‌కార్మికులు, సిబ్బందికి దసరా పండగ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో 'ఇడెం స్వరూప స్మారక సేవా సంస్థ' తరఫున ఇడెం రాధ శ్రీనివాస్ దంపతులు సిబ్బందికి ఒక్కొక్కరికి రెండు జతల కొత్త బట్టలు చొప్పున పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు నకిరెకంటి ఎల్లయ్య మరియు తలారి నరసింహ, పిట్ట మహేందర్ రెడ్డి మరియు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com




## విజయీభవ కేసీఆర్ పాటని ప్రగతిభవన్‌లో విడుదల

**హైదరాబాద్,విశాలభారతి:** నంది అవార్డు గ్రహీత, న్యాయవాది లక్ష్మణ్ గంగ రాసి, నిర్వహణ చేసిన విజయీభవ కేసీఆర్ పాటని శుక్రవారం ప్రగతి భవన్ లో కేటీఆర్ విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లీగల్ సెల్ న్యాయవాది, నంది అవార్డు గ్రహీత లక్ష్మణ్ గంగ రాసిన పాట చాలా బాగుందని అన్నారు. ఇలాంటి పాటలు ఇంకా రాయాలని చెబుతూ ఈ పాటకి నిర్మాత గ చేసిన హైకోర్టు అడ్వకేట్ పత్తి ప్రవీణ్ కుమార్ ,సంగీతం చేసిన సురేష్ బొబ్బిలి దర్శకుడు అభిలాష్ సీఎచ్, ఎడిటర్ చెన్నూరి శివకుమార్ అభినందనలు తెలిపారు, ఈ కార్యక్రమంలో హైకోర్టు బార్ అసోసిషన్ ఉపాధ్యక్షులు కళ్యాణ్ రావు చెంగల్వ గారు, హైకోర్టు న్యాయవాదులు జి.వేణుగోపాల్ రావు ,ఎమ్.వేణుగోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.



## నవరాత్రి ఉత్సవాలలో 5వ రోజు గౌరీదేవి చండీమాత రూపంలో దర్శనం

**అల్వాల్, విశాలభారతి:** అల్వాల్ పరిధి లోని వెస్ట్ వెంకటాపురం లో దసరా సందర్భంగా దుర్గ భవాని భక్త మండలి గత 15 సంవత్సరాలుగా దుర్గా మాత మండపాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇప్పటికీ ఎంతో భక్తి శ్రద్ధలతో భక్తుల ఆధ్వర్యంలో దుర్గామాతను నవరాత్రి ఉత్సవాలు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుంది.అలంకరణకు ప్రత్యేక పది నుంచి 12 లక్షల వరకు ఖర్చు నిర్వహించి పూర్తి భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తామని కమిటీ సభ్యులు అవినాష్ తెలిపారు. అందులో భాగంగా గురువారం గౌరీదేవి చండీమత రూపం లో భక్తులకు దర్శనం ఇచ్చారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ వేదిక పైన నాట్య ప్రదర్శనలు మరియు సంగీత కచేరీలు నిర్వహించి వచ్చిన భక్తులను ఆకట్టుకోవడం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అవినాష్, సూరజ్ యాదవ్, కుశాల్, అంకిత్, గోపాల్, మురళి.జి, అభిలాష్, తదితరులు పాల్గొన్నారు.



## అమ్మవార్ల మండపాల్లో సుధీర్‌రెడ్డి పూజలు

**విశాల భారతి, ఎల్బీనగర్:** దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎల్బీనగర్ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కొత్తపేట డివిజన్ పరిధిలోని పలు అమ్మవార్ల మండపాల్లో పూజా కార్యక్రమాల్లో పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లింగాల నాగేశ్వరరావు, డివిజన్ అధ్యక్షుడు లింగాల రాహుల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# సుధీర్ రెడ్డినే భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం

- **కారు గుర్తుకే ఓటు వేస్తామని ఎరుకల సంఘం లీడర్ల ఏకగ్రీవ తీర్మానం**
- **ఎరుకల కులస్తులకు కష్ట సుఖాల్లో అండగా ఉంటా**
- **ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి హామీ**



**విశాల భారతి, ఎల్బీనగర్:** ఎరుకల సాధికారతకు ఎన్నో సంక్షేమ పథకాలు తెచ్చిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ప్రభుత్వం అని, అందుకే వచ్చే ఎన్నికల్లో ఎల్బీనగర్ఎమ్మెల్యే, బీఆర్ఎస్అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ని మరోసారి గెలిపించేందుకు కారు గుర్తుకు ఓటు వేస్తామని ఎరుకల సంఘం ప్రతినిధులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. శుక్రవారం లింగోజిగూడ డివిజన్ పరిధిలోని అల్తాఫ్ నగర్ లో జరిగిన ఎరుకల సంఘం ఆత్మీయ సమావేశానికి లింగోజిగూడ మాజీ కార్పొరేటర్ముద్రబోయిన శ్రీనివాసరావుతో కలిసి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా ఎరుకల సంఘం నాయకులు మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసిన సుధీర్ రెడ్డి ఎప్పటికీ రుణపడి ఉంటామన్నారు. హైదరాబాద్‌లో ఎరుకల భవనాన్ని నిర్మిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. మద్దతు ప్రకటించి తీర్మాన పత్రాన్ని అందజేశారు. బీఆర్ఎస్ప్రభుత్వం మేనిఫెస్టోలో అందించబోతున్న సంక్షేమ పథకాలు నచ్చి తాము స్వచ్ఛందంగా బీఆర్ఎస్పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. సుధీర్ రెడ్డి పలువురు మహిళలు, పురుషులకు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎరుకల సోదరులకు బీఆర్ఎస్ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ప్రభుత్వం వస్తుందని, సీఎం కేసీఆర్హ్యాట్రిక్‌సీఎంగా మరోసారి ప్రమాణస్వీకారం చేస్తారని తెలిపారు. అందరూ తనను మరోసారి మీ అమూల్యమైన కారు గుర్తుకు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు వరప్రసాద్ రెడ్డి, కందికంటి శ్రీధర్ గౌడ్, రాకేశ్ ఠాగూర్, లక్ష్మీ ప్రసన్న, భాస్కర్ గంగపుత్ర, ఆశిష్, శ్రీనివాస్, కృష్ణ చేరినవారిలో సాయిబాబా, సంజీవ, శ్రీనివాస్, కళ్యాణ్, వెంకటయ్య, అంజలి, కవిత, జ్యోతితో పాటు 100 మంది పార్టీలో చేరారు.

# బీసీ హక్కుల సాధన కోసం బీసీ యువత ఉద్యమించాలి

- **ఆర్ కృష్ణయ్య..**
- **బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన కార్యదర్శిగా పుట్ట భాస్కర్.**



ముషీరాబాద్,విశాల భారతి: బీసీ హక్కుల సాధన కోసం బీసీ యువత ఉద్యమించాలని రాజి లేని పోరాటం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పిలుపునిచ్చారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శిగా కామారెడ్డి జిల్లా కు చెందిన పుట్ట భాస్కర్ ముదిరాజును నియమించారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య నియామక పత్రాన్ని భాస్కర్ కి అందజేసి మాట్లాడారు. బీసీ హక్కులను పాలకులు కాల రాస్తున్నారని బీసీలు చైతన్యవంతులై ఉద్యమిస్తేనే బీసీలకు సరైన ప్రాతినిధ్యం అన్ని రంగాల్లో ఉంటుందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, ఎర్ర సత్యనారాయణ, రాజేందర్, జిల్లపల్లి అంజి, నందగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇజ్రాయెల్ దురాక్రమణ దాడులను ఖండించండి



**తిరుమలాయపాలెం, విశాల భారతి:** తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో ఇజ్రాయెల్ దురాక్రమనకు నిరసనగా సీపీఐఎంఎల్‌పార్టీ ఆధ్వర్యంలో నల్లజెండాలు చేతబట్టి పార్టీ కార్యాలయం నుంచి ఇజ్రాయెల్ దురాక్రమణ నశించాలని నినాదాలు చేస్తూ బస్టాండ్ సెంటర్కు చేరుకున్నారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో ఇజ్రాయిల్ దిష్టిబొమ్మను దగ్నం చేశారు. ఈ సందర్భంగా సిపిఎంఎల్ ప్రజాపందా పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య, మాట్లాడుతూ, హిట్లర్ యూధి జాతిని అంతమొందించాలని చూసినప్పుడు వారికి ఏ దేశము ఆశ్రయము ఇవ్వకపోతే, ప్రపంచ దేశాల అభ్యర్థన మేరకు ఇజ్రాయులకు ఆశ్రయము కల్పించిన వారు పాలస్తీనీలు.అలాంటి పాలస్థానీయులను అంతమందించటమే లక్ష్యంగా అమెరికా అండదండలతో 1948 నుండి ఇప్పటివరకు పాలస్తేనాపై దురాక్రమణ యుద్ధం చేస్తున్నారు.అమాస్పై దాడుల పేరుతో,నివాస ప్రాంతాలపైన, పాఠశాలల పైన, హాస్పిటల్స్ పైన అమానమైన దాడులకు తెగబడుతున్నారు. వేలాది మందిని అంతమొందిస్తున్నారు, లక్షలాదిమంది రక్షణ స్థావరాలు దొరకబట్టి ఇబ్బందులు పెడుతున్నారు.క్షతగాత్రులకు వైద్య సౌకర్యం అందటం లేదు, 24 గంటల్లో కాజా ప్రాంతాన్ని వదిలి వెళ్లిపోవాలని అహంకారపూరితంగా హుకుం జారీ చేస్తున్నారు. పాలస్తేనా సమస్య పరిష్కారం కోసం ఐక్యరాజ్యసమితి వెంటనే చర్చలు జరిపి పాలస్తీనాలో శాంతిని నెలకొల్పాలని ఆయన అన్నారు.పాలస్తీనియులకు స్వయం పాలిత ప్రాంతాన్ని గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమానికి సిపిఎంఎల్ ప్రజాబంధు జిల్లా నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు, అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ ప్రజాపంద జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శివలింగం, జిల్లా నాయకులు మలీదు నాగేశ్వరరావు, పార్టీ మండల కార్యదర్శి సోమనపల్లి, వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు రాయల రవికుమార్, పార్టీ డివిజన్ నాయకులు ఆరింపుల వెంకన్న, ఏర్ల వెంకట అప్పారావు, పార్టీ మండల నాయకులు పోలిపుంగు ఉప్పలయ్య, పి ఓ డబ్ల్యు డివిజన్ కార్యదర్శి గోకినపల్లి సరోజన, పి వై ఎల్ పాలేరు డివిజన్ అధ్యక్షులు గోకినపల్లి నరేష్, పరిక పల్లి మధు, తేనె బాబు, కలపాల జయమ్మ, నరేష్, నామ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.